# నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం : ఎమ్మెల్యే మర్రి



మల్కాజిగిరి క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరేడ్‌మెట్, జూన్ 7 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోకజవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజిగిరి క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి సమగ్ర అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, టి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో యేళ్ళుగా ఎదుర్కొంటున్న రైల్వే చక్రబంధం నుండి నియోజకవర్గ ప్రజలకు విముక్తి కల్పించేందుకు రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో మంచినీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జలమండలి ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతామన్నారు.

పలు కాలనీల్లో బాక్స్‌డ్రైన్, స్ట్రోమ్‌వాటర్, సీసీ రోడ్లు, బీటి రోడ్లు, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం కోసం ప్రణాళికలు చేపడతా మన్నారు. చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడళ్ళ సుందరీకరణ తదితర అంశాలపై చర్చించి, నూతన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్దచేసి, టెండర్ పూర్తై మధ్యలో ఆగిపోయి పనులపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కమిటీ మెంబర్, అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునిత రాము యాదవ్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశరామ్ రెడ్డి, రావుల అంజన్న, జికె హన్మంత్‌రావు, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, కరంచంద్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, డోలిరమేష్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని జడ్సీకి వినతి




జోనల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, జూన్ 7 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ కారణంగా డివిజన్‌లో నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎల్‌బీనగర్ జోనల్ కమీషనర్ పంకజను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, నాయకులు సాయిజన్ శేఖర్ వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిదంగా వర్షాకాలం వచ్చినా నేటికి అధికారులు నాచారం పెద్ద నాల డీసెల్టింగ్ పనులను చేపట్టలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. బాబానగర్ ఎస్‌టీపీ నల్లచెరువు వరకు ట్రంక్ లైన్‌పై చాలా కాలనీల వర్షపు నీటి లైన్‌లు కలుపడం జరిగింది కానీ ట్రంక్ లైన్‌కు ఎలాంటి మెంటనెన్స్ చేపట్టకపోవడంతో వర్షపు నీరు, చెత్తాచెదారం నిండిపోవడంతో నీరు సాఫీగా వెళ్లకుండా కాలనీల్లోకి వెళ్లుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిదంగా ఇందిరానగర్‌లో ఉన్న ట్రంక్ లైన్‌లోని సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని జోనల్ కమీషనర్‌ను వారు కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు కొత్త భవనాలు నిర్మించాలి : ఎఐవైఎఫ్ నేతలు




రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిని సందర్శించిన ఎఐవైఎఫ్ నేతలు సత్యప్రసాద్, ధర్మేంద్ర తదితరులు

**ఉప్పల్, జూన్ 7 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిలోని ఇన్‌పేషంట్ వార్డులో సీలింగ్ పెచ్చులు ఊడిన సంఘటనలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు నేతలు ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రి, కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాలని భాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు శిధిలావస్థకు చేరాయని, మౌళిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రికి ఇటీవల రూ.పది లక్షల గ్రాంట్ విడుదల అయ్యిందని, మరమ్మతులు, ఇతర సదుపాయాల కోసం వీటిని ఖర్చు చేయాల్సి ఉందన్నారు. నిధులు సక్రమంగా వినియోగించకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు జరిగినట్లు వారు పేర్కొన్నారు. హోమియోపతి ఆసుపత్రి ప్రిన్సిపల్, సూపరిటెండెంట్ మధ్య సమన్వయం లేదని, పనుల విషయంలో అధికారుల అలసత్వం ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఎన్.శ్రీకాంత్, నేతలు శేఖర్, మాజీద్, అనిల్ కుమార్, మహేష్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు కార్యాలయ ముట్టడి




ఇంటర్ బోర్డు కార్యాలయ ముట్టడి చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

**తుర్కయాంజాల్, జూన్ 7 ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల మాఫియాపై ప్రభుత్వం దృష్టి సారించాలనీ, ప్రైవేటు కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం గుర్తింపులేని జూనియర్ కళాశాలలను రద్దు చేయాలనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలనీ వారు తెలిపారు. ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో స్టడీ మెటీరియల్ యూనిఫార్మ్ పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలనీ లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వంశీ, అరుణ్, శ్రీకాంత్, వినోద్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి..

**నేరేడ్‌మెట్, జూన్ 7 ప్రభాతవార్త:** డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరిస్తానని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. గత కొంతకాలంగా డివిజన్ పరిధిలోని సూర్యనగర్ ప్రజలు గుర్రపుడెక్క సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మికి తెలియజేసారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ డీఇ లౌక్య, ఏఇ సత్యలక్ష్మి తదితర సిబ్బందితో కలసి సూర్యనగర్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన సూర్యనగర్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ సాగర్, వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, నాయకులు సాయిసురేష్, కాలనీ వాసులు సుబ్రమణ్యం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ-2 మండల డిప్యూటీ ఐఓఎస్‌గా దశరథ్ బాధ్యతలు



డిప్యూటీ ఐఓఎస్‌గా దశరథ్‌ను సన్మానిస్తున్న జిటిఎ సభ్యులు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** బండ్లగూడ-2 మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా కె.దశరథ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిటిఏ రాష్ట్ర అధ్యక్షులు డి.గిరివర్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.నరసింహ, ఎస్టియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ఎమ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ మోయిన్‌ఖాన్, ఆర్‌యుపిపి అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.విజయభాస్కర్, వివిధ సంఘాల సభ్యులు అబ్దుల్ మతిన్, విజయ్‌కుమార్‌రెడ్డి, నరేష్, ఆఫీసు సభ్యులందరూ పాల్గొని డిఇఓ దశరథ్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.


## వాచ్‌మెన్ల సమస్యలపై భీమానాయక్ పోరాటం



భీమా నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ సిఐటియు కార్యాలయం వద్ద శుక్రవారం డి.భీమానాయక్ సంతాప సభ నిర్వహించారు. సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ మల్లెపాక వీరయ్య అధ్యక్షత జరిగిన సంతాప సభకు రంగారెడ్డి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ నాయక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాచ్మెన్ సమస్యల పరిష్కారం కోసం భీమ నాయక్ అనేక పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలోసరూర్ నగర్ సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి సిహెచ్.వెంకన్న, క్రాంతి, జి.చైతన్య,సి.మల్లేష్, చెన్నారం మల్లేష్, స్వామి, బాబన్న, అంజన్న, శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

## ఎంపి ఈటలతో బిజెపి నేతల బేటి



ఈటలను సత్కరిస్తున్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ తదితరులు

**ఉప్పల్, జూన్ 6 ప్రభాతవార్త :** మల్కాజిగిరిలో బిజెపి గెలుపుతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాలచందర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి భారీ మెజార్టీ వచ్చిందన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా చిలుకానగర్‌కు చెందిన కె.రాంచందర్, మల్లేష్ తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్వంచ విఠల్, చంద్రయ్య, చంద్రశేఖర్, ఆలే నరేందర్, దర్గా కృష్ణ, ముత్యాల కృష్ణారెడ్డి, తాటికంటి కిరణ్, లావణ్య, మమత, మాధవి, కిషన్, నవీన్, బ్రహ్మచారి, అరుణ్, కె.లక్ష్మణ్, రవీందర్, లక్ష్మణ్, ప్రసాద్, గోపి మోహన్, శ్రీనివాస్, శ్రీశైలం, శ్రీకాంత్, మహేష్, మదన్, పందు శ్రీరామ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



అధికారులతో కలిసి సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, జూన్ 7 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యకాలనీలో నూతనంగా నిర్మించాల్సిన సీ.సీ.రోడ్డు పనులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని, నూతన సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు సరిగా చూసుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, జీ.హెచ్.ఎం.సీ.అధికారులు రఫీ, ప్రజ్ఞ, గుంటి జంగయ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సుధాకర్, జనరల్ సెక్రెటరీ రామావత్ రవినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, సలహాదారులు గోపినాయక్, శోభమ్మ, హనుమంతు, నారాయణ, జాయింట్ సెక్రటరీ యాదగిరి, దేవేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ కక్కిరేణి చేతన




మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్, జూన్ 7 ప్రభాతవార్త :** వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్‌లో మున్సిపల్, జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయని, మంచినీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నీటి సమస్యతోపాటు, రోడ్లపై వర్షం నీరు నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ సాయికిరణ్, శానిటేషన్ డిఇ చందన, జలమండలి మేనేజర్ రవీందర్, కాలనీ సంఘం నేతలు సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, లక్ష్మణ్, అశోక్‌కుమార్, పుట్ట కృష్ణ జోగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఎలక్ట్రీషియన్‌కు అసోసియేషన్ నేతల చేయూత



గాయపడిన ఎలక్ట్రిషియన్‌కు చేయూత అందిస్తున్న అసోసియేషన్ నేతలు

**ఉప్పల్, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రమాదంలో గాయపడిన ఎలక్ట్రీషియన్‌కు రామంతాపూర్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ నేతలు చేయూత అందించారు. ఈ మేరకు అసోసియేషన్ నేతలు కొండ బాల్‌రెడ్డి, శ్రీశైలం, రవీందర్‌సింగ్, అశోక్, రమేష్, దేవేందర్, రవిచారి, మాలాద్రి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగరాజు, కృష్ణారెడ్డి, నవీన్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో గాయపడిన ఎలక్ట్రీషియన్ బోగికి ఆర్థిక సహాయంతోపాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తుండగా తమ తోటి ఎలక్ట్రీషియన్ గాయపడినట్లు తెలిపారు. అతనికి తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ శివశంకర మహామ్మాయి ఆలయంలో ఘనంగా పూజలు

**ఉప్పల్, జూన్ 7 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని శివశంకర మహామ్మాయి ఆలయంలో వైశాఖ మాస అమావాస్య సందర్భంగా శ్రీమహామ్మాయిదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు ఉప్పోజి బల్వంతచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు బిక్షపతి, రాజుగోపాలచారి, పల్లెర గోపి, చోల్లేటి బ్రహ్మచారి, శ్రీని వాస్, శ్రీధర్, విశ్వబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటా చారి, గౌతమ్, ఎస్.హనుమంతరెడ్డి, పి.రమేష్, బాలరాజు, సురేష్, నరసిం హాచారి, మహేష్‌చారి, ప్రకాష్, ఏసూరి యాదగిరి, బట్కిరి వెంకటేష్, బజారు వేణుగౌడ్, లనిల్‌రెడ్డి, రాం ప్రకాష్, తురాయి దాసు, రమేష్‌చారి, గుమిడెల్లి కిష్ణ, సంతోస్, సాయి నర్సింగ్‌రావు, మల్లేష్, పాపయ్యగౌడ్, శివకుమార్, ముదిగొండ రవి, అంజిరెడ్డి, కృష్ణచారి, శ్రీనివాస్‌రావు, బాలరాజు, కృష్ణ మోహన్‌రెడ్డి, రమేష్, పవన్‌కుమార్, వెంకటేష్, భవానీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా నియమితులైన గంగమ్మరెడ్డిని సన్మానిస్తున్న నీలిమ, వందన, శిరీష, మహేశ్వరి, పరశురాం, సైదులు యాదవ్, రవి యాదవ్, రాజేందర్ ముదిరాజ్ తదితరులు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బలాల



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, జూన్ 7 ప్రభాతవార్త :** మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, వాటర్‌వర్క్స్,విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి శుక్రవారం అక్బర్‌బాగ్ డివిజన్‌లోని పల్టాన్, సపోటబాగ్ ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిశీలించారు. స్థానిక హైద్రాబాద్ కిడ్ని హాస్పిటల్ సమీపంలో వాటర్ వర్క్స్‌శాఖ ఏర్పాటు చేసిన 150 ఎంఎం డీఐపి డిస్ట్రిబ్యూషన్ లైన్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, వాటర్ వర్క్స్ మలక్‌పేట డీజీఎం షీలారాణి, అస్మాన్‌ఘడ్ ఏరియా మేనేజర్ అల్తాఫ్, ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు కార్పొరేటర్ శ్రీవాణి అభినందన



ఈటలకు అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, జూన్ 7 ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించడం పట్ల పలువురు బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి ఎంపిగా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ గెలుపు కోసం పార్టీ నేతలు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బుర్ర రాజేశ్వర్, ఎం.జగదీశ్వర్, రేవు నరసింహా, సంకూరి కుమార స్వామి, నారాయణదాసు, దయానందరెడ్డి, వి.తిరుపతయ్య, డి.కామేష్, శైలేందర్, దేవా, నిరంజన్‌గౌడ్, సంతోష్‌గుప్త, పడిగం నగేష్, తుమ్మల రవి, తాళ్ల మంగ, భాగ్యలక్ష్మి, అరుణ, వీణ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుంచి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** గడ్డి అన్నారం డివిజన్ లలిత నగర్ కాలనీలోని గడ్డి అన్నవరక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయం కమిటీ ఛైర్మన్ ఊర నరసింహగుప్త, కోశాధికారి మార్గం రమేష్ తెలిపారు. 22వ వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం దేవాలయంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించడంతోపాటు దేవాలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దామన్నారు. ఆరు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. చాముండేశ్వరి గురు దత్త పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్‌శర్మ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి : అబ్రార్



అజంపురలో పర్యటిస్తున్న ఎంఐఎం నాయకుడు అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. అజంపుర డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఫరత్‌నగర్‌లో నాలా పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వస్తుండడంతో నాలాలో పూడికతీత పనులను ముమ్మరంగా చేయనున్నట్లు తెలిపారు. డివిజన్‌లో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్, నాయకులు గడ్డం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన దృశ్యం

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహించారు. దీనిలో భాగంగా భద్రాచలంలో గంజాయి కోనుగోలు చేసి హైదరాబాద్ కు తరలిస్తున్న ప్రేమ్‌కుమార్‌ను ఎల్బీనగర్‌లో పట్టుకున్నారు. బాలాపూర్ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడు నుంచి 1.4 కిలోల గంజాయిని స్వాధీనపరుచుకున్నట్లు ఆ శాఖ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గస్తీలో ఎస్సైలు ఫయాజ్, కృష్ణయ్యగౌడ్, రవి, వెంకట్, నర్సింహారావు సరూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.